రవాణా సౌకర్యం మెరుగుపడితేనే పట్టణాల అభివృద్ధి

● రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో కానీ మరియు దేశంలో కానీ రవాణా సౌకర్యం మెరుగుపడితేనే ఆయా పట్టణాల అభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మించినటువంటి నూతన కళ్యాణ మండపాన్ని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాకిడి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లోని అమరచింత మరియు ఆత్మకూరు పట్టణాలను తనశక్తి వంచన లేకుండా అభివృద్ధిపరి చేందుకు నిరంతరం కృషి చేస్తు న్నానని అందులో భాగంగానే ఇప్పటికే దాదాపు 200 కోట్ల నిధులు వెచ్చించిఅభివృద్ధి పనులను కొనసాగిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ప్రస్తుతం కృష్ణానదిలో నూతనంగా నిర్మి స్తున్న టువంటి రహదారి బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన వెంటనే వన పర్తి నుండి వయా ఆత్మకూరు మీదుగా మంత్రాలయం వరకు నాలుగు లైన్ల రోడ్ల ఏర్పాటుచేసి ప్రధాన సౌకర్యం పెంచడమే కాకుండా రెండు పట్టణాలను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో పాలకుల నిరక్ష ్యల్ల మూలంగా అభివృద్ధికి నోచుకోలేని అమర చింత మరి ఆత్మకూరు పట్టణాలను రూపురేఖలు మార్చేందుకు త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అంతేకాకుండా ఆత్మకూర్ ప్రజల చిరకాల కోరిక అయినటు వంటి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు దిశగా ఇప్పటికే తొలి దశ పనులు పూర్తయ్యాయని త్వరలోనే ఆత్మకూరు ప్రజలకల నెరవేర్చేందుకు శుభవార్త చెప్పేందుకు సిద్ధం గా ఉన్నట్లుగా ఆయన తెలిపారు. సమాజంలో ఆర్యవైశ్యులు అంటేనే ప్రజలకు ఒక రకమైన నమ్మకం ఉంటుందని వ్యాపారాలద్వారా అభివృద్ధి చెందడమే కాకుండా ప్రజా అవసరాలు తీర్చే విషయంలో ఆర్య వైశ్యులు ఎల్లవేళలా ముందుంటారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా కళ్యాణమండపం ఏర్పాటు చేసి పేద ఆర్య వైశ్యులకు అందుబాటులోకి తేవడం శుభపరిణామం అన్నారు. అంతకుముందుగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ నిర్వహణ కమిటీ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి దంపతులకు మరియు తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తదితరులకు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో వాకిటి శ్రీహరి దంపతులకు ప్రత్యేక ఆశీర్వ చనాలు అందజేయడమే కాకుండా శాలువాలతో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఆత్మకూర్ మున్సిపల్ చైర్మన్ నాగమణి మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు, రమేష్ శెట్టితో పాటుగా ఆర్యవైశ్య సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి, టీజీ వెంకటేష్

మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌ను సన్మానిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు

ఇండ్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం : మంత్రి వాకిటి శ్రీహరి

అమరచింత ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: ఇండ్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ప్రజా పాలన ప్రభుత్వమని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, వాకిటి శ్రీహరి అన్నారు. గురు వారం అమరచింత మండలంలో నాగల కడుమూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశానికి హాజరయ్యారు .అలాగే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల దంపతులకు రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రివర్యులు డాక్టర్‌శ్రీహరి దంపతులు నూతన పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, గత 10 ఏళ్ల పాలనలో ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వలేదని ఏర్పడిన రెండేళ్లలో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామని ఆయన అన్నారు. అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకుఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆయ న గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మఇండ్లు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ప్రజలు ప్రజాపాలనకు అండగా ఉండాలని ఆయన కోరారు. రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి కేశవ్ నాగరాజుగౌడ్, తహసి ల్దార్‌రవికుమార్,ఎంపీడీవో శ్రీనివాసులు,ఎంపీఓ నరసిం హులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరుణ్ కుమార్, జింకరవి, రమేష్ ముదిరాజ్, లక్ష్మీ కాంతరెడ్డి, కమలాకర్‌గౌడ్, శ్యాం కుమార్,మహిపాల్, హనుమంతునాయక్, తోఫిక్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఫోరెన్సిక్ రిపోర్టు ఆధారంగా నిందితులపై

సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సంగ్రామ్ జి పాటిల్

- పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చాక తదుపరి చర్యలు
- దాడి సంఘటనలో ముగ్గురు అరెస్టు, పరారీలో ఐదుగురు
- జిల్లా ఎస్పీ సంగ్రామ్ జి పాటిల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ఫోరెన్సిక్, పోస్టుమార్టం రిపోర్ట్స్ ఆధారంగా నిందితుల పై తదుపరి చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ వెల్లడించారు. నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో మల్లన్న దేవస్థానం వద్ద చోటు చేసు కున్న సంఘటన పూర్వపరాలను జిల్లా ఎస్పీ కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడిం చారు. చిన్నారి మృతి సంఘటనపై ప్రస్తుతం అందిన రిపోర్టుల ప్రకారం ఎలాంటి ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ గాయాలు లేవని ధ్రువీకరణ అయినట్లు వెల్లడించారు. పూర్తి పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాతే క్లారిటీ వస్తుందన్నారు. గణేష్ కుటుంబ సభ్యులపై దాడి సంఘ టనలో ఇప్పటి వరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ ుకు తరలించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ఐదుగురిని పట్టుకునేందుకు బృందాలను రంగం లో దించినట్లు తెలిపారు. 31 వారాలకే ప్రీ మెచ్యూర్డ్ డెలివరీ (నెలలు నిండక ముందే కాన్పు)లో పుట్టిన చిన్నారి,అనారోగ్యంతో హైదరాబాద్లోని నీలోఫర్ హాస్పి టల్లో 30 రోజులు చికిత్స పొందినట్లు ఇప్పటి వరకు తాము చేసిన దర్యాప్తులో ఆధారాలు లభించినట్లు తెలి పారు.పాప మృతికి గల కారణాలు -మిగతా4లో..

పోలీస్ దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

పోలీస్ దర్బార్‌లో మాట్లాడుతున్న ఎస్పీ, హాజరైన పోలీస్ సిబ్బంది

నారాయణపేట, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది, హోం గార్డుల తో జిల్లా ఎస్పీ డా.వినీత్ పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఎస్పీ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో సిబ్బంది తమ సేవలకు సంబంధించిన సమస్యలనువివరించారు.హెడ్‌క్వార్టర్స్‌లో మిన రల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు, డ్యూటీ సమ యాలు తదితర అంశాలను ప్రస్తావించారు. సిబ్బంది సమస్యలను స్వయంగా విన్న ఎస్పీ, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది, హోంగార్డుల పాత్ర పోలీసు శాఖలో కీలకమని ఆయన పేర్కొ న్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేష న్లు, పండుగలు మరియు ఎన్నికల సమయంలో వీరి సేవలు అమూల్య మని తెలిపారు. సిబ్బంది సంక్షేమం పట్ల జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధికారులకు నేరుగా తెలియజేయాలని సూచించారు. పెండింగ్ సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ప్రతిఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని, రోజువారీ వ్యాయామం చేయాలని, మానసిక స్థైర్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారాపోలీసుశాఖపై విశ్వాసం పెరుగుతుందని తెలి పారు. హోం గార్డులు కూడా పోలీసు కుటుంబంలో భాగమేనని ఎస్పీ ప్రశంసించారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి ఒక్క రికీ తప్పనిసరి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి.రియాజ్ హుల్ హక్, ఆర్ఐలునరసింహ, విజయ్ భాస్కర్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్‌లాల్, ఆర్ఎస్ఐలు శ్వేత, కృష్ణ చైతన్య, శివన్న, ఏఆర్ఎస్ఐలు, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

మోదీపూర్‌లో వ్యక్తి దారుణ హత్య

సంఘటన స్థలంలో రూరల్ సీఐ గాంధీ నాయక్ వివరాలు సేకరిస్తున్న దృశ్యం

కోయిలకొండ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: కోయిలకొండ మండలం మోదీ పూర్ గ్రామంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసు కుంది. పోలీసుల కథనం మేరకు ఇందుకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మోదీపూర్ గ్రామా నికి చెందిన గాదే పాగా గోవిందు(61) వ్యవసాయ, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వాడు. గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి గాదేపాగా గోవిందును పదునైన ఆయుధాలతో హత్య చేసి, గొంతు కోసి తన వ్యవసాయ పొలం లోనే పడేసి వెళ్లిపోయారు. మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీనాయక్, కోయిలకొండ ఎస్సై తిరుపాజి, గురువారం సంఘ టన స్థలానికి చేరుకొని హత్య చేసిన వివరాలను క్లూస్ టీంతో వివరాలను సేకరించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడి కొడుకు గాదెపాగా నవీన్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నామని వారు తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

బందోబస్తు పరిశీలించిన ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: జిల్లావ్యాప్తంగా నిర్వ హిస్తున్న ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరు గుమి కూడా వద్దని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్‌జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షికపరీక్షల సందర్భంగా ఈరోజు రెండవ సంవత్సరం (సెకండ్ ఇయర్) పరీక్ష నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో, మహబూబ్‌నగర్ టౌన్‌లోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించారు. జిల్లా ఎస్పీ పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.పరీక్షలు ప్రశాంతంగా -మిగతా4లో..

ప్రతి ఒక్కరికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

- ఎంసిహెచ్‌లో వెంటిలేటర్ సదుపాయాన్ని వినియోగంలోకి తేవాలి
- జిజిహెచ్‌లో సిటీ స్కాన్ సద్వినియోగపరచాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసు పత్రి, ఎంసిహెచ్‌లలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) ఎంసిహెచ్ లను సందర్శించి వాటి పరిధిలో నిర్మాణంలో ఉన్న పలు విభాగాలను పరిశీ లించారు. జీజీహెచ్ ప్రాంగణంలో సదరం శిబిరం నిర్వహణ కోసం నిర్మిస్తున్న భవన పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ నూతన సదరం క్యాంప్ భవనాన్ని మోడల్ భవనంగా తీర్చిదిద్దాలని అందుకు తగ్గట్టుగా అక్కడికి వచ్చే వికలాంగులకు తగ్గ ఏర్పాట్లు చేయాలని, మంచి వైద్య సౌక ర్యాలతో పాటు మౌలిక వసతులు కూడా కల్పించాలని ఆదేశించారు. అలాగే సీటీ స్కాన్ యంత్రం నిర్వహణ కోసం నిర్మాణంలో ఉన్న భవనం పనులను కూడా తనిఖీ చేసి, పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా భవనాల్ని అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఎంసిహెచ్‌లో చిన్న పిల్లల వార్డు తనిఖీ చేస్తున్న కలెక్టర్

జీజీహెచ్‌లో వార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

రోగులకు మెరుగైన వైద్య సేవలుఅందించడంలో ఈసౌకర్యాలు ఎంతో ఉప యోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సిటీ స్కాన్ కోసం రోగులు చాలా దూరం వెళ్లవలసి వస్తుందని, దీన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువస్తే ప్రజలకు చాలాదూరాభారం తగ్గడమే కాకుండా, సౌకర్యవంతంగా ఉంటుందని ఆదేశించారు. అదేవిధంగా జీజీహెచ్ ఆవరణలో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి, పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిష నర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. జీజీహెచ్‌లో పనిచేస్తున్నఅందరూ ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు తప్పని సరి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రోజు బయోమెట్రిక్ హాజరు నివేదికలను సమర్పించాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణతో సేవలు అందించడమే లక్ష ్యమని తెలిపారు. **ఎంసిహెచ్‌లో చిన్న పిల్లల వార్డు తనిఖీ :** ఎంసిహెచ్‌లోని చిన్నపిల్లల వార్డును తనిఖీ చేసిన కలెక్టర్ పిల్లలకు అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. అత్య వసర సమయంలో వినియోగించడానికి అందుబాటులో -మిగతా4లో..

సీఎం కప్ కబడ్డీ పోటీల్లో వనపర్తి జట్టు విజయం

వనపర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: తెలంగాణ సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో వనపర్తి జట్టు విజయంపై సభ్యులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సీఎం కప్ 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో వనపర్తి జిల్లా జట్టు విజే తగా నిలిచింది. ఈ సందర్భంగా విజేత జట్టు సభ్యులు గురువారం కలెక్ట ర్ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యా దపూర్వకంగా కలుసుకున్నారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ జట్టు సభ్యులను అభినందించి, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడం వనపర్తి జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. కబడ్డీ క్రీడాభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పనలో జిల్లా పరిపాలన తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం, మార్గ దర్శకత్వం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కాగా గతేడాది మూలమల్ల కబడ్డీ బృందానికి రూ. 3.50 లక్షలతో కలెక్టర్ తన నిధుల నుంచి మ్యాట్ ఇప్పించిన విషయం తెలి సిందే. జట్టు సభ్యులు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి మూలమల్ల గ్రామంలో కబడ్డీ సాధనకు అవసరమైన సదుపాయాలు కల్పించినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తాము రాష్ట్ర స్థాయిలో విజయం సాధించగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ కురుమయ్య,పద్మారెడ్డి, కోచ్‌లు, క్రీడాశాఖ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

కబడ్డీ జట్టు విజేతలను అభినందిస్తున్న కలెక్టర్

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి

రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలుపై ప్రతి పోలీస్ స్టేషన్‌లో విలేజ్ హిస్టరీ షీట్స్ అప్డేట్ చేయాలి
చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు
ఎన్‌ఫోర్స్‌మెంట్ వేగవంతం చేయాలి
నెలవారీ నేర సమీక్ష సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి

మాట్లాడుతున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి26 ప్రభాత వార్త: జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని ఎస్పీ జానకి తెలిపారు. సైబర్ నేరాల పై ప్రత్యేక దృష్టి సారించి, ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను చేధించాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యా లయం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా ఎస్పీ డి.జానకి ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో నమో దైన కేసుల స్థితిగతులు, పెండింగ్ కేసుల పరిష్కా రం, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్‌ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్షపడే విధంగా చట్టపరమైన బలమైన ఆధారాలు సమర్పించాలని సూచించారు. బాధి తులకు న్యాయం అందేలా త్వరితగతిన కేసులను పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిరక్ష ్యల్లగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అన్ని పోలీస్ స్టేషన్లలో విలేజ్ హిస్టరీ షీట్స్‌ను అప్డేట్ చేయాలని, గ్రామాల వారీగా నేర చరిత్రపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. విలేజ్ పోలీస్ అధికా రులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను తెలు సుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలి పారు. నైట్ బీట్, పెట్రోలింగ్ విధులను మరింత సమగ్రంగా నిర్వహించాలని, -మిగతా4లో..

పేట జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రతీక్ జైన్

నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్

నారాయణపేట, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా ప్రతీక్ జైన్ ఐఏఎస్ 2017 బ్యాచ్ బాధ్య తలు నిర్వహిస్తున్నారు. పరిపా లనలో పారదర్శకత, ప్రజలకు అందుబాటులో సేవలు అందిం చడం లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు. ఇంతకు ముందు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పని చేసిన ఆయన గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించి, గ్రామీణాభివృద్ధి పట్టణ పరిపాలనలో మంచి అనుభవాన్ని సంపాదించారు.ప్రస్తుతం పేట జిల్లాలో అభివృద్ధి కార్యక్ర మాల వేగవంతం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక నారాయణపేట జిల్లాలో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన సిక్తా పట్నాయక్ సాధారణ బదిలీల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ శాఖలో సెక్రటరీగా బాధ్యతలు స్వీక రించారు. అలాగే 2018బ్యాచ్ ఐఏఎస్ అధికారి ఫణిందర్ రెడ్డిని నారాయణపేట జిల్లాఅదనపు కలెక్టర్‌గా నియమించారు.జిల్లా అభివృద్ధి దిశగా కొత్త పరిపాలనా బృందంతో మరింత వేగం పెరుగుతుందని అధికారులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీఎం సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

వెల్దండ, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదల సొంతింటి కళ నెరవేరుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీఎం సోదరులు ఎనుముల తిరుపతిరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కు డు వంశీకృష్ణలు అన్నారు. వెల్దండ మండల కేంద్రానికి చెందిన రాం పురం శ్రీనుకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంతో ఇంటి పనులు పూర్తి చేసుకొని గురువారం గృహప్రవేశానికి ముఖ్యఅతిథులు ఎమ్మెల్యే నారా యణరెడ్డి,సీఎం సోదరులుతిరుపతిరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్‌లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి పూజలు నిర్వహించి ఇందిరమ్మ ఇల్లును లబ్ధిదారులకు అందజేసి వారినిశాలువాలతో సన్మానించినారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల -మిగతా4లో..

బాలల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలి

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి. ఇందిర

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: బాలల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులను డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి.ఇందిరఆదేశించారు. రాష్ట్ర న్యాయ సేవా అధి కార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి డి.ఇందిర గురు వారం బాలసదన్, మహబూబ్‌నగర్‌ను సందర్శించారు. ఈ సందర్భం గా అక్కడ నివసిస్తున్న బాలల పరిస్థితులు, వసతి సదుపాయాలు, ఆహారం, విద్యా సౌకర్యాలు ఆరోగ్య పరిరక్షణ అంశాలను పరిశీలిం చారు. బాలలకు అందుతున్న సౌకర్యాలు వారి సమస్యలను తెలుసు కొని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు.బాలలతో ముచ్చటిస్తూ, వారి విద్యాభివృద్ధి, శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బాలల హక్కులు,బాలల సంరక్షణ చట్టాలపైఅవగాహన కల్పించడంతో పాటు, బాలలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న అధికారులను సంప్రదిం చా

ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. పి. లక్ష్మణ్

అడ్డాకుల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గురువారం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పీఎం శ్రీ ఉన్నత పాఠశాల అడ్డాకుల ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం ప్రేరణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రసిద్ధ కవి, రచయిత పల్లెర్ల రామమోహన రావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. పి. లక్ష్మణ్, కెరీర్ గైడ్ కుమారి ఖాజబేగం విచ్చేశారు. తెలుగు పుస్తక రచయితలలో ప్రముఖులైన పల్లెర్ల రామమోహన రావు మాట్లాడుతూ రామాయణం ఆధారంగా విద్యార్థులు ఎలాంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలో ఆయన విద్యార్థులకు తెలియజేశారు. కుమారి ఖాజబేగం సాధారణ స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన క్రమాన్ని వివరిస్తూ పదవ తరగతి తర్వాత కెరీర్ గైడెన్స్ గురించి ఆమె తెలిపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. పి. లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మంచి పనులు చేయాలి. ఎలాంటి పనులు చేయకూడదు, మనిషన్నవాడు ఏ విధంగా బ్రతకాలి మొదలైన విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. అతిథులుగా విచ్చేసిన వారిని ఎంఈఓ ప్రకాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెంట పారుతున్న కెఎల్ఐ నీరు

ఉప్పునుంతల తాడురు మార్గంలో రోడ్డు వెంట పారుతున్న కెఎల్ఐ నీరు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఉప్పునుంతల తాడురు మార్గం లో ఉన్న మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కాలువ కింది భాగంలో నీరు రోడ్డు వెంట పారుతున్న పట్టించుకోవడం లేదు. కాల్వ కింద ఉన్న పీడర్ ఛానల్ ద్వారా సరఫరా అవుతున్న నీటి కి అడ్డుగా మట్టికట్ట వేయడంతో నీరు పొంగిపొర్లి రోడ్డు మొత్తం దెబ్బతింది. కాల్వ కింది భాగం కు వెళ్లకుండా అవకాశం లేకపోవడంతో నీరు రోడ్డుపైకి రోడ్డు వెంట పారుతుండడంతో ఉన్న కొద్ది పాటి బిటి రోడ్డు దెబ్బతింది. దీంతో ఈ మార్గం కంకర తేలి పాదచారులు వెళ్లలేని దుస్థితికి నెలకొంది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి ఉప్పునుంతల నుంచి వెళ్లే మార్గంలో కాలువ నీరు పోయే విధంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ జమ్ములమ్మ ఆలయ హుండీ లెక్కింపు

అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు చేస్తున్న దృశ్యం

గద్వాల ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: శ్రీ జమ్ములమ్మ, పరశురామ ఆలయ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. ఈ లెక్కింపు దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు శ వెంకటేశ్వరి, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్, యూనియన్ బ్యాంకు మేనేజర్ ,సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తుల సమక్షంలో జరిగింది. శ్రీ జమ్ములమ్మ,పరశురామస్వామి వారి జాతర2026 సంవత్సరం అనంతరం నాలుగు వారములకు సంబంధించి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా , నాలుగు వారములకు గాను మొత్తం హుండీ ఆదాయం రూ"22,85,518 / అక్షరాల (ఇరవై రెండు లక్షల ఎనబై ఐదు వేలా ఐదువందల పద్దెనిమిది రూపాయలు) ఆదాయం వచ్చినదని ఆలయ అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపు యందు మిశ్రమ వెండి 000 510 000 వచ్చిందని, మిశ్రమబంగారం ఏమియు రాలేదని తెలిపారు.ఇదే సందర్భంలో గత సంవత్సరం జాతర 2025 సం "సందర్భంలో ఆరు వారంలకు గాను హుండీ ఆదాయం రూ"27,78,778 / లు వచ్చినదని తెలిపారు.

మంత్రి ఆదేశానుసారం స్థల పరిశీలన

స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ఆత్మకూర్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ శివారులో వెలసినటువంటి చర్ల పరమేశ్వర స్వామి దేవాలయానికి తీగలవంతెన ఏర్పాటు చేసి ఎందుకుగాను గురువారం రోజు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశానుసారంతో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి స్థలాన్ని పరిశీలించినట్లుగా ఆత్మకూర్ తాసిల్దార్ షేక్ చాంద్ పాషా తెలిపారు. పరమేశ్వర స్వామి చెరువు పై గల బిటి రోడ్డు నుండి దేవాలయం వరకు కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న తీగలవంతెన నిర్మాణానికి రాష్ట్రమంత్రి ఆదేశించడంతో వివిధశాఖలకు చెందిన అధికారులతో కలిసి త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా తాసిల్దార్ తెలిపారు. ప్రతి సంవత్సరం జాతర జరుగుతున్న సమయంలో ఆత్మకూరు పట్టణ ప్రజలకే కాకుండా ఇతర సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రోడ్డు పై నుండి తీగల వంతెన ఏర్పాటు చేయడంతో భక్తులకు దర్శనార్థాలు సులువుగా కొనసాగేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ నాగమణి వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వార్డు కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, సద్దల తులసి వెంకట్ రాములు,కోట్ల తిరుపతి తదితరులతో పాటుగా పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రైతులకు ఉచిత మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోయిలకొండ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: కోయిలకొండ మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. గురువారం మండలంలోని సంగనోని పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ గంగపురి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పశువులకు ప్రజల వ్యాధుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో కృత్రిమ గర్భధారణ చేసిన పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించి ఉచిత మందులను రైతులకు పంపిణీ చేశారు. దూడలకు నట్టల నివారణ మందులను తాపడం జరిగిందని పశు వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ భంగపట్నం పశువైద్యాధికారి జయప్రద, కొత్లాబాద్ పశువైద్య అధికారి హర్షవర్ధన్, గోపాలమిత్ర సూపర్వైజర్ విజయ్, పశు వైద్య సిబ్బంది సతీష్, సీనియర్ గోపాలమిత్ర అశోక్, మండల గోపాల మిత్రులు బి వెంకటనారాయణ, రామకృష్ణ, రాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అధికారుల పాత్రలు పోషించిన విద్యార్థులు

ఆత్మకూర్ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: భావి భారత పౌరులను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని శ్రీవాణి పాఠశాల అకాడమిక్ అడ్వైజర్ విశ్వేశ్వర్ పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్ తదితరులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో గురువారం రోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసినటువంటి స్వయం పరిపాలనదినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్గా పూజిత జిల్లా విద్యాధికారిగా రవీందర్ మండల విద్యాధికారిగా శ్రీకాంత్ తదితరులతో పాటుగా పలువురు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి పాత్రలకు న్యాయం చేకూర్చడం పట్ల అకాడమిక్ అడ్వైజర్ విశ్వేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు. సమాజంలో విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలికి తీసేందుకు స్వయం పరిపాలన దినోత్సవాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఉపాధ్యాయులు పాత్ర పోషించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటుగా ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

లక్ష్మీనరసింహస్వామి గర్భగుడి (ఇన్‌సెట్లో) శ్రీ లక్ష్మీ నృసింహస్వామి

ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో రేపటి 28 నుంచి మార్చి 05 వరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సాహ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నరసింహులు తెలిపారు. రేపు 28 గురువారం స్వామివారికి అభిషేకం, స్వస్తి పుణ్య వచనము, విశ్వక్సేన ఆరాధనం, పుణ్యాహవచనము, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, మృత్యంగ్రహణం, అధ్యయనోత్సవ కార్యక్రమం, అంకురార్పణం, ఆంజనేయ స్వామి మృత్తికా స్నానం,జలాధివాసము,01.0.2026 శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు పుణ్యాహవాచనము, ఉదయం 11.30 నిమిషాలకు ధ్వజారోహణం, సాయంత్రం 6.00 గంటలకు దేవతాహ్వానము, తదుపరి తీర్థ ప్రసాద వితరణం, రాత్రి బేరిపూజ, హంస వాహన సేవ తీర్థ ప్రసాద వితరణ, ఆంజనేయ స్వామికి మూర్తి హోమం, జీవతత్వ న్యాసాధి హోమం, శయనాది వాసం, ధ్యానాది వాసము. మార్చి 02 సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి వారి ప్రాణ ప్రతిష్ట, కుంభ ప్రోక్షణ ఉదయం 6 నుంచి 9 గంటల వరకు నిత్య హోమములు, బలిహరణం, గరుడ వాహన సేవ, తీర్థ ప్రసాద వితరణ మోహిని సేవ, ఉదయం 10.05 గంటలకు ఎదుర్కోళు తదుపరి ఉదయం 11.15 నిమిషాలకు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. స్వామివారి కల్యాణోత్సవానికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ దంపతులు, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా. మల్లు రవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచు కుళ్ళ రాజేష్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు తెలిపారు. కళ్యాణోత్సవానికి తిలకించడానికి వచ్చిన భక్తులకు, ప్రజలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి వారి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అదే రోజు సాయంత్రం 7 గంటల నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కోలాటం పోటీలు నిర్వహించ బడుతుందని వారు పేర్కొన్నారు.03.03.2026 మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు నిత్య హోమములు, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణములు, రాత్రి గజవాహన సేవ, రాత్రి 11 గంటలకు రథోత్సవం (తేరు), ముఖ్యంగా చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి ఏడు గంటల వరకు దేవాలయం మూయ బడుతుందనీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాహణ అధికారి నర్సింహులు తెలిపారు. అనంతరం సంప్రోక్షణ, దేవాలయ నిత్య కార్యక్రమాలు జరుపబడునని వివరించారు. రాత్రి 8 గంటలకు శ్రీ చెన్నకేశవ స్వామి భజన బృందం మామిళ్ళపల్లి వారిచే చెన్నకేశవ స్వామి నాటకం జరుగునని వారు వివరించారు.04 బుధవారం రోజు ఉదయం 08 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిత్య హోమములు, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణములు, రాత్రి 07 గుంటలకు అశ్వ వాహన సేవ, దోప్పోత్సవం, మధ్యాహ్నం 3 గంటలకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు,05 గురువారం ఉదయం 10 గంటలకు హోమం, బలిహరణం, పూర్ణాహుతి,శేష వాహన సేవ, చక్ర తీర్థం (నాగ వెల్లి), ఉదయం 11 గంటలకు అంతర్రాష్ట్ర వృషభ రాజులచే బండ లాగుడు పోటీలు ఉంటాయి. ఈ పోటీలను తిలకించేందుకు వచ్చిన భక్త జనానికి మధ్యాహ్నం ఎయంఆర్ ఆగ్రో ఇండ్రస్టీస్ ప్రొఫె టర్స్ మాజీ జడ్పిటిసి అనంత ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు నిర్వహించిన రోజుల్లో జరిగే కార్యక్రమాలకు పాల్గొన్న వారికి ప్రోత్సాహకాలు అందించేందుకు ముందుకు వచ్చారు.02 న జరుగు ఉమ్మడి జిల్లా కోలాటాల పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ. 30 వేల నగదు ప్రోత్సాహం కడారి రవీందర్ ఫిజికల్ డైరెక్టర్ మామిళ్ళపల్లి, ద్వితీయ బహుమతి రూ.20 వేలు కొత్త మధుసూదన్ రావు పెద్దాపూర్, తృతీయ బహుమతి రూ.15 వేలు చల్ల మల్ల పరమేష్ గౌడు మామిళ్ళపల్లి, నాలుగో బహుమతి రూ. 10 వేలు మామిళ్ళపల్లి ఉపసర్పంచ్ పానం సైదులు,3 చెన్నకేశవ స్వామి నాటకం వేసిన వారికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వారి సౌజన్యంతో నగదు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఉత్సాహ కమిటీ చైర్మన్, ఈఓ వివరించారు. 04 బుధవారం ట్రాక్టర్ రివర్స్ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి రూ. 3 వేలు, తృతీయ బహుమతి రూ. 2 వేల నగదు ప్రోత్సాహం బియ్యపు పద్మా రెడ్డి, గనుగుల నారాయణ, ఉల్పర వెంకటేష్ మొల్గర వారి సౌజన్యంతో.05 గురువారం అంతర్రాష్ట్ర వృషభ రాజుల చే నిర్వహించబడే బండ లాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.1 లక్ష రూపాయలు ఉప్పరిపల్లి సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, ద్వితీయ బహుమతి రూ.80 వేలు ఎడ్ల నరేష్ యాదవ్ లత్తిపూర్, తృతీయ బహుమతి రూ.60 వేలు అయ్యవారిపల్లి సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి, నాల్గో బహుమతి రూ.40 వేలు గోపిరెడ్డి అనురాధ రఘుపతి రెడ్డి రికవరీ హాస్పిటల్ (ఎండి) బాలాపూర్ హైదరాబాద్ వారిచే,5 వ బహుమతి రూ.20 వేలు గొడుగు యాదయ్య పెద్దాపూర్, ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి జతకు కాన్సిలేషన్ బహుమతులు రూ 5 చొప్పున నగదు ప్రోత్సాహం తోటపల్లి మహేష్ మొల్గర వారి సౌజన్యంతో అందజేయనున్నట్లు చైర్మన్,ఇఓ పేర్కొన్నారు. అదేవిధంగా దేవాలయ ప్రాంగణంలో లైటింగ్ ఏర్పాటు కోసం దాసర్లపల్లి గ్రామానికి చెందిన గంగుల నరసింహ రెడ్డి సౌజన్యంతో రూ.1 లక్ష రూపాయలతో లైటింగ్ ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. దేవాలయ మండపంలో క్యూ లైన్ బార్ కేడ్ దాత మాజీ వైస్ ఎంపీపీ వేముల నివేదిత నరసింహారావు దంపతులు పెద్దాపూర్, ఆలయ కళ్యాణ మండపాలు కలర్ దాత స్వర్గీయ నల్లగంటి బాల కిష్టమ్మ, జంగయ్య జ్ఞాపకార్థం వారి మనవండ్లు మామిళ్ళపల్లి, యాగశాల నిర్మాణ దాత సురభి వెంకటేశ్వర్ రావు తెలకపల్లి, ఆంజనేయస్వామి పునర్ ప్రతిష్టః దాతలు తుమ్మోజు జంగమ్మ, బ్రహ్మచారి దంపతులు మామిళ్ళపల్లి, స్వర్గీయ సురభి నందకిషోర్ రావు జ్ఞాపకార్థం వారి పుత్రిక సురభి మైత్రి తెలకపల్లి, మోకురాల బాలమ్మ, సోపులు గౌడ్ దంపతులు మామిళ్ళపల్లి వారి చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సహ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, శ్రీ మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వాహణ అధికారి నర్సింహులు వివరించారు.

హెల్త్ కార్డులతో ఉద్యోగులకు ఊరట

పిఆర్‌సి అమలుపై దృష్టి సారించాలన్న డిటిఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్కరామస్వామి

ఉప్పునుంతల ఫిబ్రవరి26 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయడం పట్ల డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జక్కరామస్వామి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఉప్పునుంతల మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో డిటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా పిఆర్‌సి విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం విచారకరమన్నారు. నూతన పిఆర్‌సి గడువు ముగిసి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. అదేవిధంగా జీవో నెంబర్ 25ను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. పిల్లలు లేరనే సాకుతో గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలను మూసివేయడం తగదన్నారు. తండాలు, గ్రామాల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, తరగతికొక గది ఏర్పాటు చేయడంతో పాటు టాయిలెట్లు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నెలకు సుమారు 700 కోట్లు విడుదలవుతున్నప్పటికీ అవి సరిపోవడం లేదని, కనీసం నెలకు రూ. 1500 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యను ప్రైవేటీకరణ దిశగా నెట్టే సంస్కరణలు చేయకుండా, పేదల పక్షాన ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే సమయంలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక, నైపుణ్య విద్యను శాస్త్రీయంగా అందించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు డిటి నాయక్, బల్మూర్ మండల అధ్యక్షుడు కే. నాగరాజు సహా పలువురు డిటిఎఫ్ సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఉప్పునుంతల మండల డిటిఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిటిఎఫ్ మండల అధ్యక్షునిగా డి. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బిఏ. రత్న ప్రసాద్, కే. జ్యోతి, ప్రధాన కార్యదర్శి గా జి.హనుమంతు, కార్యదర్శులుగా పి. జానకి రామ్, సి. భార్గవ్, ఎండి. హజారుద్దీన్, రాము, జిల్లా కౌన్సిలర్లు గా జక్కరామస్వామి ,శంకర్ రాథోడ్ ,వెంకటయ్య, ఎం. లక్ష్మి, ఆడిట్ కమిటీ కన్వీనర్ విఘ్నేశ్వరీ, సభ్యులుగా వి. శ్యామల, వసంత్ కుమార్, పి. పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ విద్యా అంశాలు, ఉపాధ్యాయ సమస్యలపై విద్యాశాఖ అధికారులకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని సమావేశంలో పేర్కొన్నారు.

కొనసాగుతున్న రంజాన్ ఉపవాస దీక్షలు

ఉప్పునుంతలలో ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : రంజాన్ మాసపు పవిత్రతకు అద్దం పట్టేలా మండల కేంద్రంలోని మజీద్ ఏ యూసుఫ్ లో ఇఫ్తార్ అనంతరం తరావీహ్ నమాజులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉపవాస దీక్షలలో భాగంగా ప్రతి రోజు సాయంత్రం సూర్యాస్తమయానంతరం ఇఫ్తార్ ఏర్పాటు చేయగా, అనంతరం ప్రత్యేక ప్రార్థనలైన తరావీహ్ నమాజులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు మస్జీద్‌కు తరలివచ్చి నమాజులు నిర్వహించడమే కాకుండా, పవిత్ర గ్రంథమైన ఖురాన్ పారాయణంలో పాల్గొంటున్నారు. రంజాన్ మాసంలో ఖురాన్‌ను సంపూర్ణంగా చదివే ఆచారం కొనసాగుతుండగా, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో తమ సమయాన్ని గడుపుతున్నారు. మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాట్లు క్రమబద్ధంగా కొనసాగుతున్నాయి. ఉపవాసం పాటిస్తున్న వారికి త్రాగునీరు, ఖర్జూరాలు, స్వల్పాహారం వంటి వసతులు కల్పిస్తున్నారు. గ్రామాలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రంజాన్ మాసం సౌహార్దం, సహనం, సేవాభావాన్ని బోధిస్తుందని పెద్దలు పేర్కొంటున్నారు. ఉపవాస దీక్షల ద్వారా ఆత్మ నియంత్రణతో పాటు పేదల పట్ల సహానుభూతి పెంపొందుతుందని తెలిపారు. మస్జీద్ ఏ యూసుఫ్‌లో కొనసాగుతున్న ఇఫ్తార్, తరావీహ్ నమాజులు మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభను పెంచుతూ ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నాయి.

చంద్రఘడ్ కోటను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్

చంద్రఘడ్ కోటను పరిశీలిస్తున్న కేశం నాగరాజు గౌడ్

అమరచింత ఫిబ్రవరి26,ప్రభాతవార్త:రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి,డాక్టర్ వాకటి శ్రీహరి సహకారంతో చంద్రఘడ్ కోటను పర్యటక కేంద్రముగా అభివృద్ధి చేస్తామని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్ అన్నారు. గురువారం అమరచింత మండలంలోని చంద్రఘడ్ కోటను అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల నిధులు కేటాయించిన సందర్భంగా ఎండోమెంట్ డి ఈ, తో కలిసి కేశం నాగరాజు గౌడ్ చంద్రఘడ్ కోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు, డాక్టర్ వాకిటి శ్రీహరి ఎన్నికలలో చంద్రఘడ్ కోటను పర్యటన కేంద్రంగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల నిధులతో సుందరీకరణతో పనులు చేపడుతామని అన్నారు.అలాగే చంద్రఘడ్ గ్రామానికి డ్రైనేజీలు, సీసీ రోడ్లు పనులు చేపట్టామని ఆయన తెలిపారు. అలాగే చంద్రగడ్ లిఫ్ట్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రెండు కోట్ల నిధులతో మోటర్లు రిపేర్ చేయించి రైతులకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయముగా ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, జింక రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వాన పత్రిక

కలెక్టర్‌ను శాలువా కప్పి సన్మానిస్తున్న ఉత్సాహ కమిటీ చైర్మన్ నరసింహారావు, ఇఓ నరసింహులు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో రేపటి నుంచి వచ్చే నెల 5 వరకు జరుగు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఉత్సాహ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాహణ అధికారి నర్సింహులు గురువారం ఆహ్వాన పత్రిక అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, అదనపు కలెక్టర్ అమరేందర్‌లను వేరువేరుగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతకముందు వారిని కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, కార్యనిర్వాహణ అధికారి నర్సింహులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం

ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి

చెత్తను తొలగింపును పరిశీలిస్తున్న సర్పంచ్

చిన్న చింతకుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం గ్రామంలోని మురుగు కాలువలోని చెత్తను పంచాయతీ సిబ్బందితో తొలగించారు. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల్లో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలో పిచ్చి మొక్క

వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

వీపనగండ్ల ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించవలసిన అవసరము ఎంతైనా ఉన్నదని వీపనగండ్ల ఎస్ ఐ కే రాణి డ్రైవర్లకు ప్రయాణికులకు సూచించారు. వీపనగండ్ల మండల కేంద్రంలో రహదారి అవగాహన రూల్స్ ను పాటిద్దాం ప్రమాదాలను నిర్మూలిద్దాం అనే అంశంపై గురువారం నాడు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి ప్రజలకు అవగాహన అనే అంశం పైన ఆమె మాట్లాడారు. డ్రైవర్లుగా ఉండే వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడపడం జరుగుతుందని అంతేకాకుండా చెవుల దగ్గర సెల్ ఫోన్లు పెట్టుకొని వాహనాలు నడపడం జరుగుతుందని ఇలాంటి నిరక్ష్యమైనటువంటి పద్ధతులలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అలాంటప్పుడు ఇంటి దగ్గర ఉన్న ఎవరైతే బాధిత కుటుంబాలు ఉంటారో వారు రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని అందుకోసం వారి కుటుంబాలు వారిపై ఆధారపడే ఉంటాయని తగు జాగ్రత్తలు పాటించి వాహనాలు నడపాలని ఆమె తెలిపారు. అంతేకాక చిన్నచిన్న వాహనాలలో వెళ్లే ప్రయాణికులు కూడా జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంటుందని ఈ విషయాలు పోలీస్ శాఖ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు.

రోడ్డుపై వెహికల్ నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి

ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బల్మూర్ మాజీ ఎంపీటీసీ, కిసాన్ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ పై దాడి చేసిన బిజెపి నాయకుడు, ఉప సర్పంచ్ అనంత సీతారాం రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం బల్మూర్ తహసిల్దార్ ముందు దాడి చేసిన ఉప సర్పంచ్ అనంత సీతారాం రెడ్డి దాడి చేశారని, గతంలో అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో మాట్లాడారని వెంటనే పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతో పాటు మండల ఉపాధ్యక్షులు మశన్న మాజీ సర్పంచ్ ఎలికంటి శ్రీనివాసులు, కొండారెడ్డిపల్లి సర్పంచ్ పంబ రాధాకృష్ణ, పోలిశెట్టిపల్లి గ్రామ అధ్యక్షుడు ఆకారపు పరమేశ్, ఆకారపు అంజి, మైలారం సుధాకర్, జగపతి, నిరంజన్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు మాజీ ఎంపీటీసీ పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్న మల్ రెడ్డి వెంకట్ రెడ్డి

భర్త వేధింపులు.. పోలీసుల కౌన్సిలింగ్

చిన్న చింతకుంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని నెల్లికొండి గ్రామానికి చెందిన బోయ పెద్ద నరసింహ భార్య జ్యోతి భార్య భర్తలు. భర్త నిత్యం మద్యం తాగి తనను వేధిస్తున్నాడని భార్య పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేసి వేధింపులపై పోలీస్ స్టేషన్ కు వెళ్తానని చెప్తే పోలీస్ స్టేషన్ కు రాకుండా అడ్డుకుంటున్నాడని తెలుపగా బుధవారం రాత్రిఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి బాధితురాలు ఇంటికి వెళ్లి ఆమె చెప్పిన విధంగా ఫిర్యాదు రాసుకొని ఫిర్యాదు పై భర్త పెద్ద నరసింహ పైకేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎఫ్ఐఆర్ కాపీని ఆమె ఇంటికి వెళ్లి అందజేసినట్లు ఆయన తెలిపారు. భర్తకు కౌన్సిలింగ్ ఇచ్చి మరోమారు ఇలాంటి ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని సూచించడం జరిగిందన్నారు. గ్రామాలలో ఎవరైనా బాధిత మహిళలు పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి చెప్తే పోలీసులు వాళ్ళ ఇంటికి వెళ్లి దరఖాస్తు తీసుకొని దానిపై కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు డీజీపీ ప్రవేశపెట్టిన ఈ సదుపాయాన్ని పోలీస్ స్టేషన్ కు రాలేని మహిళలు, సీనియర్ సిటిజన్స్, చిన్నపిల్లలు, తీవ్ర గాయాలైన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎస్సై తెలిపారు.

ఇంటి వద్ద ఫిర్యాదు తీసుకుంటున్న ఎస్సై, పోలీస్ సిబ్బంది

టాయిలెట్స్ ఏర్పాటుకు భూమి పూజ చేసిన సర్పంచ్

శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండలంలోని నగరాల మూడవ సెంటర్‌లో స్కూల్ గ్రౌండ్ దగ్గర స్కూల్‌కు సంబంధించిన కిచెన్ షెడ్డు బాలికల టాయిలెట్స్ మంజూరు కావడం జరిగింది. వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నగరాల గ్రామ సర్పంచ్ గుంటి మహాదేవ సాగర్ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. పాఠశాలకు బాలికల కోసం టాయిలెట్స్ మంజూరు అయ్యేవిధంగా సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకొని టాయిలెట్స్ కోసం భూమి పూజ చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు తూడి మెగా రెడ్డికి గ్రామ సర్పంచ్ గుంటి మహాదేవ సాగర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మహదేవ్ సాగర్ తో పాటు ఉపసర్పంచ్ సి.కురుమయ్య, వార్డు మెంబర్ శివ, నారాయణ, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, పాఠశాల సిబ్బంది నరేష్ నాయుడు, నవీన్, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

భూమిపూజ చేస్తున్న సర్పంచ్ గుంటి మహదేవ్ సాగర్

ఊర చెరువు పరిసర ప్రాంతాల పరిశీలన

ఉప్పునుంతల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పరపల్లి గ్రామ శివారులో ఉన్న ఊర చెరువును ఇరిగేషన్ ఎఇ అలివేల పరిశీలించారు. చెరువు శివారులో ఉన్న ఆలయంలో ఇటీవల జరిగిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరిగిందని ప్రభాస్ ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి తెలిపారు. ఆదరణ కోల్పోయిన ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని, ఇటీవల ఎండోమెంట్ అధికారులతో మాట్లాడడం జరిగిందని, పురాతనమైన ఆలయంలో పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తామన్నారు. చెరువులో ముళ్ల కంచ మధ్య ఉన్న ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రపరచి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. గ్రామస్తుల సహకారంతో అధికారుల సమన్వయంతో ఆలయ అభివృద్ధికి త్వరలోనే పనులు చేపడతామన్నారు. ఊర చెరువు సమీపంలో ఉన్న పురాతన ఆలయాన్ని పరిశీలించిన వారిలో వారితో పాటు ఉప సర్పంచ్ రేసోజు శ్రీనివాస చారి, ఎంకటి ఆంజనేయులు, రేసోజు మహేష్ చారి, తిరుపతయ్య, వెంకటేష్, ఏంకంటి మల్లేష్, భాస్కర్ రెడ్డి, భాస్కర్, శేఖర్ తదితరులున్నారు.

పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు

మనో ప్రగతి క్యాంప్‌లో భాగంగా అన్నదానం

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎంఎ డీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న దివ్యాంగుల కార్యాలయంలో ప్రతి నెల నిర్వహించే మనో ప్రగతిక్యాంప్‌లో పాల్గొన్న వారికి 16వ వార్డ్ కౌన్సిలర్ ఆల్కూరి పావని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగులకు నిర్వహించే క్యాంప్‌లో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వారు ప్రతినెలా వస్తుంటారని, వారికి ఇక మీదట ప్రతినెలా తమ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని అల్కూరి పావని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, దివ్యాంగుల శాఖ అధికారి కిరణ్, సీసీ అనురాధ, ఆయా వెంకటమ్మ, 16వ వార్డ్ నాయకులు ఆనంపల్లి రమేష్ వల్లంపల్లి గురురాజ్, మధు, ప్రవీణ్ కుమార్, రాకేష్, రాము, సతీష్, రంజాన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అందరిచూపు టెరిటోరి ఎన్నికలపైనే

-ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఎదురు చూపులు

-మండల పరిషత్,జిల్లా పరిషత్ చైర్మన్ల పదవులపై అధికార,ప్రతిపక్ష పార్టీ ఆశలు

భూత్పూర్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త : అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో విజయం చవిచూసిన అధికార పార్టీ కాంగ్రెస్ ప్రస్తుతం స్థానిక ఎన్నికలపైన దృష్టిని సారించింది.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో తన సత్తా చాటిన కాంగ్రెస్ ప్రస్తుతం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలలో ఆదేస్పూర్తిని కొనసాగించి తద్వారా మండల,జిల్లా పరిషత్‌లలో ఎంపీపీ,జిల్లా పరిషత్ చైర్మన్ పదవుల కోసం ఆరాటపడుతోంది.పదవులనాశించే నాయకులు మండల,జిల్లా పరిషత్ ఎన్నికలు ఎప్పుడెప్పుడాయని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.భూత్పూర్ మండలంలోని 10ఎంపీటీసీ(తాటికొండ-2,పోతులమడుగు-1,అన్నాసాగర్-1,తాటిపర్తి అండ్ కొత్తూర్-1,కరివెన-1,కొత్తమొల్గర-1,కప్పెట-1,మద్దిగట్ల-1,వెల్కిచర్ల-1)స్థానాలు,ఒక జెడ్పీటీసీ(భూత్పూర్)స్థానాల పదవులకు త్వరలో జరిగే ఎన్నికల కోసం పలు పార్టీల నాయకులు సమాయత్తమౌతున్నారు.భూత్పూర్ మండలంలోని పది ఎంపీటీసీ స్థానాలు గెలిచి చైర్మన్ పదవీని దక్కించుకోవాలని అధికార పార్టీ కాంగ్రెస్ యత్నిస్తుండగా,అన్ని స్థానాలు గెలిచి మండల పీఠంపై తమ పార్టీ అభ్యర్థిని కూర్చొబెట్టి బీఆర్ఎస్‌కు పూర్వవైభవాన్ని తేవాలని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ యోచిస్తోంది.భూత్పూర్ ఎంపిపి స్థానం ఎస్టీ కిరిజర్వు అయితే అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి మండలంలోని పోతులమడుగు గ్రామం సుక్యతండాకు చెందిన మాజీ సర్పంచి ముడావత్ హరియా నాయక్‌కే ఎక్కువ ఛాన్స్ ఉన్నట్టు పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.ప్రతిపక్ష బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే ఇదే తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ రమేష్‌చందర్,అంజనేయులునాయక్‌లకు అవకాశం ఉంది.ఎస్సీకి రిజర్వు అయితే అధికార పార్టీ నుంచి హస్సాపూర్‌కు చెందిన మాజీ సర్పంచి కొండన్న,రావులపల్లికి చెందిన మొల్గర నర్సింహులు.ఇక జిల్లా పరిషత్ పదవీ జనరల్‌కు కేటాయిస్తే అధికార పార్టీ కాంగ్రెస్ తరపున మద్దిగట్ల గ్రామానికి చెందిన భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డినే కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తారని చెబుతున్నారు.ఇక ఇదే స్థానానికి సంబంధించి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుంచి మందడి సరోజ్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా నిలబెట్టవచ్చనే ఊహాగానాలు వినవస్తున్నాయి.అసెంబ్లీ,పార్ల మెంట్,గ్రామ పంచాయతీల ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ఇదేస్పూర్తితో రాబోయే మండల,జిల్లా పరిషత్తులకు జరిగే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి తన విజయ పరంపరను కొనసాగించాలని యోచిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.గతంలో మండలంలోని పలు గ్రామ పంచాయతీలు బీఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి.అయితే అధికారం చేపట్టిన రెండేళ్లలోనే ఈ ప్రాంత ఎమ్మెల్యే జీఎంఆర్ కలుపుగోరుతనం,కలివిడితనం,అభివృద్ధి పథకాలు,పనులతో దేవరకద్ర నియోజకవర్గంలోని 134గ్రామ పంచాయతీలకుగాను దాదాపు 80జీపీలు కాంగ్రెస్ ఖాతాలోకి వస్తాయి.ఇదేస్పూర్తితో మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అనూహ్యరీతిలో విజయం సాధించి దేవరకద్ర నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు (భూత్పూర్,కొత్తకోట,దేవరకద్ర)కాంగ్రెస్ కైవసం చేసుకుంది.నియోజకవర్గంలోని 37కౌన్సిలర్ల స్థానాలకు 24స్థానాలు కాంగ్రెస్ చేజిక్కించుకుని అధికారం హస్తగతం చేసుకుంది.ఇదేస్పూర్తితో మండల,జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే మండల,జిల్లా పరిషత్తులలో అధికారాల్ని చేజిక్కించుకోవచ్చనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు పలువురు పరిశీలకులు భావిస్తున్నారు.

గ్రామ అభివృద్ధి నా ధ్యేయం...

అభివృద్ధిని అడ్డుకోవద్దు, జీనుగురాల గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ

దేవరకద్ర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:గ్రామ సమగ్ర అభివృదే తన ప్రధాన లక్ష్యం అని, మౌలిక వసతులు తాగు నీరు, రహదారులు, విద్య, వైద్యం, వంటి అంశాలలో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని, ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జీనుగురాల సర్పంచ్ కుమ్మరి నాగమ్మ అన్నారు. గురువారం వార్తా పత్రికతో ఆమె మాట్లాడుతూ జినుగురాల గ్రామంలో అభివృద్ధి పనులపై వస్తున్న ఆరోపణలను గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ తీవ్రంగా ఖండించారు. రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు సరైన గోదాం లేక ఇబ్బందులు పడుతున్నందుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గోదాం భవనం మంజూరు చేయించామని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో చర్చించి, మండలానికి మంజూరైన గోదాం జీనుగురాలకు తీసుకొచ్చామని పేర్కొన్నారు. గ్రామానికి అనువుగా ప్రధాన రహదారి సమీపంలోని ఖాళీ స్థలంలో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని అన్నారు. గ్రామంలోని మేము చేసే అభివృద్ధి పనులను చూసి కొందరు ఓర్వలేక అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని, అభివృద్ధి పనుల కోసం చేపట్టిన చర్యలపై వస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. రాకపోకలకు అడ్డుగా ఉన్న కొన్ని ఎండిన చెట్లను తొలగిస్తుండగా, దానిలో 15 చేట్లు మాత్రమే ప్రకృతి వనం చెట్లు ధ్వంసం అయ్యాయి. ఆ చెట్లను పక్క స్థలంలో నాటుతామని గ్రామ సర్పంచ్ తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులకు, అడ్డంకులు సృష్టించడం తగదని అన్నారు. స్వార్థ రాజకీయాలతో అభివృద్ధి పనులకు ఆటంకాలు కలిగిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి ప్రయాణాన్ని ఎవరు అడ్డుకోలేరని గ్రామ సర్పంచ్ కుమ్మరి నాగమ్మ స్పష్టం చేశారు.

ముంతన్ గోడ్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మంతన్ గోడ్ ఉన్నత పాఠశాలలోనేడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల 10 వతరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులుగా, కలెక్టర్లుగా, డీఈవోలుగా హెడ్మాస్టర్లుగా వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలని ప్రశంసనీయంగా పోషించారు. ప్రధానోపాధ్యాయులుగా ఎండి అబ్దుల్ ఖదీర్, కలెక్టర్‌గా జి కావేరి, అడిషనల్ కలెక్టర్‌గా డి అనూష, డీఈవోగా కే జ్యోతి, డిప్యూటీ డిఈఓగా సి.శిరీష, ఎంఈవోగా కే నరేష్ వ్యవహరించారు. మధ్యాహ్నం సెషన్‌లో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన విద్యార్థులందరూ తమ తమ అనుభవాలను పాఠశాల విద్యార్థులతో,ఉపాధ్యాయులతో పంచుకున్నారు. కె.అనూష అనే విద్యార్థిని బోధనలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నది. ఎండి సమీర్ అనే విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ మండల ఎంఈఓ, గజిటెడ్ హెడ్మాస్టర్, ఖాజా అమీరుద్దీన్ ముఖ్య అతిథిగా వచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహా చారి, శ్రీనివాసరావు,సునంద, సూర్యచంద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్ సైతం కార్యక్రమాన్ని వీక్షించారు.

స్వపరి పాలన దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

సంప్రదాయ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం

బిజినపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: సహజ పద్ధతులను విస్తరించడం, రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని పునరుద్ధరించడం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతుందని రిసోర్స్ పర్సన్ ఆదిలక్ష్మి అన్నారు. నంది వడ్డమాను గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఏడిఏ పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా సహజ వనరులతో (జీవామృతం, ఘన జీవామృతం) వ్యవసాయం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.4,000వేల చొప్పున రెండేళ్లపాటు ప్రోత్సాహం అందుతుంది అన్నారు. తక్కువ పెట్టుబడి, సురక్షితమైన ఆహారం, మెరుగైన నేల ఆరోగ్యం వాతావరణ స్థితిస్థాపకత ప్రయోజనాలు ఉంటాయన్నారు.ఈ మిషన్ ద్వారా 1 కోటి మంది రైతులను సహజ వ్యవసాయం వైపు మళ్లించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది అని వివరించారు.భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక స్వతంత్ర కేంద్ర ప్రాయోజిత పథకం. రసాయన రహిత, సంప్రదాయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని పెంపొందించడం రైతులకు అధిక ఆదాయాన్ని అందించడం దీని ముఖ్య ఉద్దేశం అని వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శైల, ఏవో కమల్ కుమార్ ఏఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

పేట జిల్లా కేంద్రంలో వీరసావర్కర్ వర్ధంతి వేడుకలు

నారాయణపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : హిందుత్వ సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన ప్రముఖ వ్యక్తి వీర సావర్కర్ అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ చౌరస్తాలో వీరసావర్కర్ వర్ధంతి వేడుక లను విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చౌరస్తాలో ఉన్న సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీర సావర్కర్ 1883 సంవత్సరం నాసిక్ సమీపంలోని భాగూర్ గ్రామంలో జన్మించాడన్నారు. వీర సావర్కర్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, రాజకీయ నాయకుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విప్లవ కార్యకలాపాలు చేశాడని తెలిపారు. అభినవ భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించాడనీ పేర్కొన్నారు. బ్రిటిష్ కు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని కూడా గడిపాడని తెలిపారు. వీర సావర్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో మురళీ భట్టడ్, రవికుమార్ గౌడ్, అరవింద్, కడుదాస్ ప్రవీణ్, శ్రవణ్, మ్యాతరి ఆకాష్, చక్రి, భోగం అన్వేష్, గిరీష్, బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వీరసావర్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

లోక్ అదాలత్ ద్వారా ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం

నారాయణపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీసెస్ కార్యదర్శి వింధ్య నాయక్ తెలిపారు. లోక్ అదాలత్ రాజీమార్గంలో కేసుల పరిష్కారానికి ఉత్తమ వేదిక అని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని 14 పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 6,500 కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయించిన టార్గెట్ మేరకు కేసుల డిస్పోజల్ జరగాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, ఎన్ఐ యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్లు కేసులపై సమీక్ష నిర్వహించారు. చార్జ్ షీట్లు పెండింగ్‌లో ఉంటే వెంటనే దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు ముందుగా పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను ప్రతి పోలీస్ స్టేషన్ నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

పోస్టర్ విడుదల చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు

బహుమతుల ప్రధానం

బహుమతులు పొందిన విద్యార్థులతో కరస్పాండెంట్ సవరన్న

గద్వాల ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: ప్రగతి స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. రెండవ రోజు అయినా గురువారం సైన్స్ ఫెయిర్ లో విద్యార్థుల ప్రదర్శనలను పేరెంట్స్, ప్రముకులు దాదాపు 600మందికి పైగా తిలకించారు. విద్యార్థుల ప్రదర్శనలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కొన్ని ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రతిభ గాంచిన ప్రదర్శనల విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాలకరస్పాండెంట్ సవ రన్న,టీచర్లు లత,అరుణ, సత్యన్న, షాహిన,రేవతి పాల్గొన్నారు.

రెండో రోజు 157 మంది గైర్హాజరు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా రెండోరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి.గురువారం జరిగిన పార్ట్2 సెకండ్ లాంగ్వేజ్ జనరల్ ఒకేషనల్ సబ్జెక్టులు కలిపి మొత్తం 10020 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 9863 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారు. గురువారం ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని అధికారులు తెలిపారు. జనరల్ 102 ఒకేషనల్ 35 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు.

కెమిస్ట్రీ ఏడో సెమిస్టర్ బ్యాక్ లాగ్ ఫలితాలు విడుదల



ఫలితాలు విడుదల చేస్తున్న ఉపకులపతి ప్రొ॥ జిఎన్. శ్రీనివాస్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో పాలమూరు విశ్వవిద్యలయం ఉపకులపతి ప్రొ॥ జిఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్ బాబుతో కలిసి ఐదో సంవత్సరం ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఏడో సెమిస్టర్ రెగ్యులర్ బ్యాక్ లాక్ పరీక్ష ఫలితాలను విడుదల చేసారు. ఐదో సంవత్సరం ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఏడో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఆన్‌లైన్ ,ఆఫ్ లైన్ ఉత్తీర్ణత శాతం 69.39 ఉత్తీర్

జోగులాంబ గద్వాల కలెక్టర్ బి. యం. సంతోష్ బదిలీ

గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియామకం

గద్వాలఫిబ్రవరి26, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ (ఐఏఎస్ 2017)బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఆయనను గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ పదవిలో అదనపు బాధ్యతలు నిర్వహించిన సబ్యసాచి ఘోష్ నుండి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.కాగా,సంతోష్ స్థానంలో జోగులాంబ గద్వాల జిల్లా కొత్త కలెక్టర్‌గా ప్రస్తుతం జనగామ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న రిజ్వాన్ భాషా షేక్ (ఐఏఎస్ 2017)నియమితులయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీరు తక్షణమే తమ కొత్త బాధ్యతల్లో చేరనున్నారు.

ఫోరెన్సిక్ రిపోర్టు ఆధారంగా నిందితులపై సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడైన తర్వాత తగు చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. జాతరలో జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేపట్టేందుకు సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. సంఘటన విచారణకు బాధిత కుటుంబ సభ్యులు పూర్తిగా సహకరించాలని కోరారు. ఫోరెన్సిక్ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్ట్ లో చిన్న ఆధారం దొరికినా హత్య కేసు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు.విలేకరుల సమావేశంలో ఏఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎస్పి బుర్రి శ్రీనివాసులు ఉన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. దొంగ తనాల కేసుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధి తులకు తిరిగి అందించాలన్నారు. చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసు కుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. అంతేకాకుండా సిబ్బంది సమస్యలను సమయానికి పరిష్కరిం చేందుకు ఎస్ఐలు సరైన విధంగా ఎండార్స్ చేసి ఉన్నతాధికారులకు పంపా లని సూచించారు. ఇటీవల నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తిచేసినందుకు జిల్లాపోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినం దించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్బి రత్నం, డీఎస్పీలు, వెంకటే శ్వర్లు, రమణారెడ్డి సీఐలు, అప్పయ్య, అయిజజుద్దీన్, కమలాకర్, రామ కృష్ణ, ఆర్ఐలు, కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని, అన్ని వర్గాల సంక్షేమం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో నిరు పేదలకు ఒక ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్‌యాదవ్, పర్వత్‌రెడ్డి, తహసిల్దార్ కార్తీక్‌కుమార్,ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, కాంట్రాక్టర్ శశిపాల్‌రెడ్డి, జక్కులచిన్న జంగయ్యయాదవ్, ఉపసర్పంచ్ శ్రీను ముది రాజ్, రాజశేఖర్, హరికిషన్ నాయక్, పుల్లయ్య, పురుషోత్తంచారి, రమేష్, కిష్టాల్,బాబాతో పాటు తదితరులు ఉన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

(మొదటి పేజీ తరువాయి)

పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయడం, అనధికార వ్యక్తులు గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకో వడం, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై కఠిన నిబంధనలు పాటించేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష సమయాల్లో ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలనిట్రాఫిక్ అధికారులకుసూచించారు.విద్యార్థులు సమయా నికి పరీక్ష కేంద్రానికిచేరుకునేలా సహకరించాలని తెలిపారు. విద్యా ర్థులు, తల్లిదండ్రులు ప్రశాంతవాతావరణాన్ని కాపాడాలని,అపోహలు లేదా రూమర్లు నమ్మవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంబంధిత సర్కిల్ ఇన్స్‌పెక్టర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వెంటిలేటర్ సదుపాయం పనిచేస్తుందా లేదా అని ఆరా తీశారు. వెంటిలేటర్‌పని చేస్తుందని సిబ్బందిబదులు ఇవ్వగా,స్వయంగా కలెక్టం వెంటిలేటర్ సౌకర్యాన్ని దగ్గరినుండి పరిశీలించారు. అత్యవసర నిమిత్తం ఆస్పత్రికి వచ్చే చిన్న పిల్లలకు వెంటిలేటర్ సద్వినియోగ పరచాలని ఆదేశిం చారు. అదేవిధంగా పోషకాహారం లోపంతో ఉండే చిన్నారులను సిఫారసు చేసే ఎన్ ఆర్ సి విభాగాన్ని పరిశీ లించి అక్కడ చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. నూతన ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనుల సందర్శన: వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నూతనంగా నిర్మిస్తున్న ఎస్సీ హాస్టల్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. నూతన హాస్టల్ భవనంలో విద్యార్థులకు కల్పించే సదుపాయాలను పరిశీలించారు. మార్చి 10వ తేదీ కల్లా భవనాన్ని పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. చివరి దశలో ఉన్న నిర్మాణ పనులు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని గుత్తేదారుకుఆదేశించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిం టెండెంట్ మల్లికార్జున్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కాలం చెల్లిన జీవో 25ను సవరించాలి

నారాయణపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోహేతుబద్ధీకరణ చేపట్టాలనే ఆలోచనలో ఉన్న నేపథ్యంలో కాలం చెల్లిన జీవో నెం.25ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించి కొత్త జీవో విడుదల చేయాలని తపస్ జిల్లా శాఖ అధ్యక్షులు నరసింహ, కార్యదర్శి రవీందర్ డిమాండు చేశారు. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యా యుడిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలనే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా 1:19 నిష్పత్తిలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు దీర్ఘకాల సెలవులు తీసుకున్న సందర్భంలో వారి స్థానంలో అర్హత గలవారిని ప్రత్యేకవాలంటీర్లుగా నియమించాలని సూచించారు. దీని వల్ల బోధనలోఅంతరాయం కలగదనితెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో పీఈటీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పిఆర్సీ, డిఏలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థుల కోసం రూ.85 వేల చెక్కు అందజేత

నారాయణపేట, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలోని కొలంపల్లి మండలంలో భీష్మ రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్సా విద్యార్థుల కోసం రూ.85 వేల చెక్కు అందజేశారు. ఈ చెక్కును ఫౌండేషన్ చైర్మన్ డా.రాజ్ కుమార్‌రెడ్డి మదర్సా దారుల్ ఉలూమ్ అష్రఫియా కు సంబంధించిన అష్రఫియా ఎడ్యుకేషన్ సొసైటీ నాజిమ్ డా.సయ్యద్ అహ్మద్ హుస్సేన్ అష్రఫ్ కి అందజేశారు. ఈ సందర్భంగా డా సయ్యద్ అహ్మద్ హుసైనీ మాట్లాడుతూ విద్యార్థులకు ఆధునిక యుగానికి అనుగుణంగా కంప్యూటర్ విద్యనుఅందించేందుకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలుకు అందించిన రూ.85 వేల సహాయానికి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండేషన్ జిల్లాలో పలు ఫలాహీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తోందని పేర్కొన్నారు. డా.రాజ్‌కుమార్‌రెడ్డి సేవలను ప్రశంసిస్తూ ఆయనకు సన్మానం నిర్వహించారు. తదుపరి కొలంపల్లి పర్యటనలో భాగంగా కతలియ వద్ద డా. రాజ్‌కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వార్డులో పర్యటించి.. సమస్యలు గుర్తించి..

22వ డివిజన్‌లో కార్పొరేటర్ మర్రి జ్యోతి రాఘవరెడ్డి తొలి పర్యటన

మున్సిపల్ అధికారులతో కలిసి రెండు గంటల పాటు మార్నింగ్ వాక్

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్‌లో మున్సిపల్ అధికారులతో కలిసి కార్పొరేటర్ మర్రి జ్యోతి రాఘవరెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పద్మావతి కాలనీలో ప్రధాన రహదారి మధ్యలో పూల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. సుదర్శన్ బేకరీ చౌరస్తాలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కాలనీలో వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ కోసం వ్యాక్సినేషన్ కార్యక్రమంపై కమిషనర్ రామానుజుల రెడ్డి అధికారులను ప్రశ్నించి, చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలనీలో రోడ్ల సమస్యలను కార్పొరేటర్ మర్రి జ్యోతి రాఘవ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్‌పనులు చేపట్టనున్నందున కొత్త రోడ్ల నిర్మాణాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు. అయ్యప్ప టెంపుల్ రోడ్డులోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, మిషన్ భగీరథ నీటి లీకేజీ సమస్యను గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. కాలనీలో మరిన్నిరోడ్ల అభివృద్ధికి త్వరలో టెండర్లు పిలవ నున్నట్లు కమిషనర్ తెలిపారు. అదనంగా కాలనీలో పలు రోడ్ల అభివృ ద్ధికి నిధులకు ఆమోదం లభించినట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి

మున్సిపల్ అధికారులతో కలిసి 22వ వార్డులో మార్నింగ్ వాక్ చేస్తూ సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ మర్రి జ్యోతి రాఘవరెడ్డి

పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.వజ్రలింగం ఇంటి వద్ద నుంచి పద్మావతి కాలనీ మెయిన్ రోడ్డు వరకు రూ.50 లక్షలతో రోడ్డు, హను మాన్ టెంపుల్ నుంచి మెయిన్ రోడ్డు వరకు రూ.34 లక్షలతో రోడ్డు, హరిరాజుఇంటినుంచి శ్రీనివాసులు ఇంటి వరకు రూ.30 లక్షలతో రోడ్డు, అలాగే పంచముఖి ఆలయం కాలనీ నుంచి బంగారం మైసమ్మ ఆర్చి వరకు రూ.50లక్షలతో రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్పొ రేటర్‌గా ఎన్నికైన తర్వాతతొలిసారిగావార్డ్ పర్యటనకు రావడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. పర్యటనలో కాలనీవాసులు సురేష్, సుధాకర్, మోహన్ రెడ్డి, మర్రి ప్రీతం రెడ్డి సురేష్ మహేష్ పాల్గొన్నారు.

పరిమితులకు మించి ఆలోచించాలి

మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి

పరిష్కారాలను సృష్టించాలి

గ్రాన్ టూరిస్మో 2.0 లో ఉపకులపతి శ్రీనివాస్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి పరిమితులకు మించి ఆలోచించమని ప్రోత్సహిస్తున్నామని పాలమూరు విశ్వవిద్యా లయ ఉపకులపతి శ్రీనివాస్ అన్నారు. ఫార్మసీ కళాశాల ఆడిటో రియంలో ఐక్యఏసి ప్లేస్‌మెంట్ సెల్ నిర్వహించిన గ్రాన్ టూరిస్మో 2.0 అనేది సైన్స్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం వ్యవస్థాపకత స్టార్టప్‌ల గురించి ఇన్నోవేషన్ క్యాంపస్ సిరీస్ నిర్వహించారు. ముఖ్య అతిథి గా వైస్‌ఛాన్సలర్ జి.ఎన్.శ్రీనివాస్, గౌరవ అతిథి ప్రొ॥ పి. రమేష్ బాబు రిజిస్ట్రార్, కన్వీనర్ డా. డి.మధుసూదన్‌రెడ్డి, రితికా మారంపల్లి కార్పొ రేట్ రిలేషన్స్ హెడ్, సిసిఎంబి, డా. సిహెచ్. రవికాంత్, ఫార్మసీ కళా శాల ప్రిన్సిపాల్ డా. ఎస్ఎన్ అర్జున్ కుమార్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పాల్గొ న్నారు.ఈ సందర్భంగావీసీమాట్లాడుతూ వ్యవసాయం, ఆరోగ్య సంరక్ష ణ,గ్రామీణాభివృద్ధి, స్థిరత్వం వంటిమీ పరిసరాలలోని సమస్య లను గుర్తించి, మిమ్మల్ని మీరు ఇలా ప్రశ్నించుకోండి: నేను ఒక పరిష్కా రాన్ని సృష్టించగలనా?గొప్పసంస్థలు కూడా ఒకప్పుడు యువ మనస్సు లలో చిన్న ఆలోచనలుగా ప్రారంభమయ్యాయన్నారు.గ్రాన్ టూరిస్మో 2.0 ఒక ప్రయాణాన్ని సూచిస్తుందన్నారు. అన్వేషణ, ప్రయోగం సంస్థ యొక్క ప్రయాణం. ఏదైనా గ్రాండ్ టూర్‌లో వలె, సవాళ్లు, అభ్యాస వక్రతలు, ఆవిష్కరణలు ఉంటాయని,రిస్క్ తీసుకోవడానికి, వైఫల్యాలను అధిగ

మాట్లాడుతున్న ఉపకుల పతి శ్రీనివాస్

మించడానికి స్థితిస్థాపకత ఆలోచనలను ప్రభావవంతమైన పరిష్కారా లుగా మార్చడానికి స్పష్టత అవసరమన్నారు. ఆవిష్కరణ ఒంటరిగా జరగ దని, ఇది సహకారంలో వృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమం అటు వంటి సహకారానికి ఒక చక్కటి ఉదాహరణ అన్నారు.ఐక్య ఏసి చొరవలు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమ పరస్పర చర్యలు ప్లేస్‌మెంట్ మద్దతు ద్వారా, మేము మా విద్యార్థులను డిగ్రీల కోసం మాత్రమే కాకుండా, డైనమిక్ కెరీర్‌లు వ్యవస్థాపక వెంచర్‌ల కోసం సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తరువాత సెషన్‌ను జెరూష ఇంక్యుబేషన్ కోఆర్డినేటర్ సీసీఎంబి వ్యవస్థాపకత అవసరం, స్టార్టప్‌ను అభివృద్ధి చేయడం గురించి వివరించారు.కార్యక్రమంలో ఎంబీఏ, వృక్ష శాస్త్రం, పర్యావరణ శాస్త్రం, ఫార్మసీ, డా. పి సిలాస్ విద్యార్థులు, డా.వి. ప్రభాకర్‌రెడ్డి, డా, కస్తూరి ఎంఎస్ తేజస్విని, ఎంఎస్ సంతోషి, ఎంఎస్ దివ్య మిస్టర్‌మోహిత్ మిస్టర్‌రాజ్‌కుమార్ సిసిఎంబి సిబ్బంది పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇండ్లతో పేదల కళ్లల్లో ఆనందం

బండమీదిపల్లిలో నూతన గృహ ప్రవేశంలో

డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాకారం అవుతుందని, నూతన గృహప్రవేశంలో లబ్ధిదారుల కండ్లల్లో ఆనందం చూస్తున్నామని మహబూబ్‌నగర్ కార్పొ రేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి అన్నారు. మహ బూబ్‌నగర్ నియోజకవర్గ 11వ డివిజన్ బండమీదిపల్లిలోని బుడగ జంగం కాలనీలో రాజు లక్ష్మమ్మల నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని,ఇందిరమ్మఇండ్లు ప్రజలకు ఆశ్రయంగా నిలిచాయి" అని డిప్యూటీ మేయర్ అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి,నేరుగా లబ్ధిదారులఖాతాల్లో ఇందిరమ్మ ఇండ్లు డబ్బు జమ చేస్తున్నా

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో ఎమ్మెస్సార్

మని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు భద్రత, ఆత్మ విశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తను కృషి చేస్తాను అని సురేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 30వ కార్పొరేటర్ గిరి గౌడ్,డీలర్ శ్రీనివాసులు,బుచ్చన్న, ఆంజనేయులు, వెంకటస్వామి, తిరు పతియ్యగౌడ్,గంగయాదవ్, రాములు,మహేందర్, శ్రీను,రాజు, రామ చందర్, ఇప్పలి రాజు, నవీన్, మహేష్ నాయక్, కాశీమ్ పాల్గొన్నారు.

హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి

టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్

అర్రైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్ క్రైమ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు ఎస్‌వి డిగ్రీ కళాశాలలో గురువారం మహబూబ్‌నగర్ జిల్లా టూ టౌన్ పోలీస్‌ల ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ పోలీస్ సిబ్బంది కళాశాల విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లేన్ క్రమశిక్షణ, సరైన విధంగా ఓవర్ టేకింగ్ చేయడం, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనాలలో సీట్ బెల్ట్ వినియో గం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు వంటి అంశాలను వివరించారు. అలాగే నాలుగు సంవత్సరాల పైబడిన పిల్లల కు కూడా హెల్మెట్ అవసరమని తెలియజేశారు. అదనంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించి, ప్రమాదాలను ముందుగానే ఊహించ

అర్రైవ్ అలైవ్" రోడ్డు భద్రతపై పవర్ ప్రజంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డం, వేగ నియంత్రణ, సురక్షిత దూరం పాటించడం, డ్రైవింగ్ సమయం లో మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం వర్షం, పొగమంచు, రాత్రి వేళల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ట్రాఫి క్ నియమాలను ఖచ్చితంగా పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఉందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అర్రైవ్ అలైవ్" కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు పోలీసులు తెలిపారు.

విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

హాజరైన త్రిదండి రామానుజ జీయర్ స్వామి

వనపర్తి రూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పానుగల్ మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త రాజు నాయక్ ఆధ్వర్యంలో గురువారం శ్రీశ్రీశ్రీ శ్వేతాచల శ్రీనివాస విగ్రహ, శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ప్రతిష్టను త్రిదండి అహోబిలం రామానుజ జీయర్ స్వామి చేతులమీదుగా విగ్రహ ప్రతిష్టతో పాటు ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాన్ని గిరిజన వాసులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గిరిజన నాయకులు, మహిళలు, యువకులు, భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వారం రోజులపాటు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. అదేవిధంగా వెంకటేశ్వర స్వామి,పద్మావతిదంపతులకుకళ్యాణ మహోత్సవాన్ని నిర్వ హించారు. అనంతరం త్రిదండి రామానుజన్ జీయర్ స్వామి భక్తులను తన ప్రవచనాలతో పరవశింపజేశారు.స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమా నికి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, తాండ వాసి ఇస్నాపూర్ కౌన్సిలర్ వెంకటేష్ నాయక్, మాజీ ఎంపీపీలు శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, కమలేశ్వర రావు,మాజీ జడ్పిటిసి రవికుమార్,సర్పంచులు ఉషాలింగ్యానాయక్, హేమాద్రి నాయుడు,జంబులయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యానాయక్, కాంగ్రెస్ నాయకులు రవి నాయక్, దాతలు తదితరులు పాల్గొన్నారు.

ఆటోకి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నారాయణపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి కేసు నమోదు చేశారు కోటకొండ గ్రామానికి చెందిన మూడింట్ల కృష్ణ (తండ్రి: వెంకటప్ప)కు చెందిన టీఎస్ ఓజియుఏ 4941 నంబర్ గల ఆటోను రాత్రిసమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వ కంగా నిప్పు పెట్టి కాల్చివేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమా చారం అందుకున్న వెంటనే రూరల్ ఎస్సై రాముడు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడితో మాట్లాడి వివరాలు సేకరించారు బాధితుడి నుంచి ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. ఆటోకు నిప్పు పెట్టిన వ్యక్తులను త్వరలోనే గుర్తించి పట్టుకుని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల ఆస్తుల రక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని సూచించారు.

నేడు ప్రమాణ స్వీకార మహోత్సవం

బాధ్యతలు చేపట్టనున్న మేయర్ మమత,

డిప్యూటీ మేయర్ ఎం.సురేందర్ రెడ్డి

ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి వాకిటి శ్రీహరి

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 26 ప్రభాత వార్త: మహ బూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం నేడు ప్రమాణ స్వీకారం చేయ నున్నది. శుక్రవారం ఉదయం 11గంటలకు కొత్తగా ఏర్పడిన మహా బూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కి ఏకగ్రీవంగా ఎన్నికైన మేయర్ మమత శ్రీనివా సులు, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్‌రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టను న్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసం వర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, బి.మధుసూధన్‌రెడ్డి పాల్గొననున్నారు. మాహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు,మాహబూబ్‌నగర్ రూరల్,అర్బన్ మండలఅధ్యక్షులు, మహిళఅధ్యక్షురాలు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,బీసీసెల్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సెల్ యూత్ విభాగము, మహిళా విభాగము, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలునాయకులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు.

బాధ్యతలు చేపట్టనున్న మేయర్ మమత, డిప్యూటీ మేయర్ ఎం.సురేందర్ రెడ్డిలు

ఎస్పీని కలిసిన మేయర్, డిప్యూటీ మేయర్

ఎస్పీని కలిసి సన్మానిస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్‌లు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవ